కోలుకోని పారిశ్రామికోత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: పారిశ్రామిక రంగం మళ్లీ పడకేసింది. తయారీ, గనులు, విద్యుత్ రంగాలు నిరాశాజనక పనితీరు కనబర్చడంతో ఫిబ్రవరిలో పారిశ్రామిక రంగ ప్రగతి ఆరు నెలల కనిష్ఠ స్థాయిని తాకుతూ 2.9 శాతానికి పరిమితమైంది. జాతీయ గణాంకాల శాఖ విడుదల చేసిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. అంతక్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 5.6 శాతంతో పోలిస్తే సగానికి సగం తగ్గింది. మరోవైపు, గతేడాది ఆగస్టు నెలలో నమోదైన సున్న శాతం తర్వాత ఇదే కనిష్ఠ స్థాయి కావడం విశేషం. ఫిబ్రవరి నెలలో తయారీ రంగ పనితీరు నిరాశాజనకంగా నమోదైందని, ఏడాది క్రితం 4.9 శాతంగా ఉన్న వృద్ధి ఈసారి 2.9 శాతానికి పరిమితంకావడం మొత్తం పారిశ్రామిక రంగంపై ప్రతికూల ప్రభావం చూపిందని పేర్కొంది. అలాగే గనుల రంగంలో వృద్ధి కూడా 8.1 శాతం నుంచి 1.6 శాతానికి పరిమితమైనట్టు పేర్కొంది. 2024 ఫిబ్రవరి నెలలో 7.6 శాతంగా నమోదైన విద్యుత్ రంగ వృద్ధి ఈసారికిగాను 3.6 శాతానికి దిగొచ్చిందని తెలిపింది. క్యాపిటల్ గూడ్స్ 8.2 శాతం వృద్ధిని కనబరచగా, కన్జ్యూమర్ డ్యూరబుల్ 3.8 శాతం వృద్ధి నమోదైంది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us onX@SCRailwayindia
ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడవచ్చును.

టెండర్ నోటీస్ నెం. 14/2025 తేది: 11.04.2025. PUB/0379

స్టోర్స్ ఐటమ్‌ల సరఫరా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

దిగువ టెండర్లు ఆన్‌లైన్ ద్వారా విడుదల చేయబడినవి. టెండరుదార్లు వెబ్‌సైట్ **www.ireps.gov.in**ను దర్శించి, వారి ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలి. టెండరు వివరణ, పరిమాణం, బయానా, SDను వెబ్‌సైట్‌లో చూడవచ్చును. మాన్యువల్‌గా దాఖలు చేసిన ఆఫర్లు అంగీకరించబడవని గమనించగలరు. పోస్టుద్వారా పంపిన ఆఫర్లు పరిశీలించబడవు. **టెండరు ముగింపు సమయం టెండరు గడువు తేదీన 14.30 గం.లు.** ''అన్ని దేశీయ ఆఫర్ల కొరకు EMD, **www.ireps.gov.in**లో లభించే విధంగా వయా ఆన్‌లైన్ సిస్టమ్ ద్వారా మాత్రమే అంగీకరించబడతాయి.

టెండర్ నం.	సంక్షిప్త వివరణ
30253639	అల్యూమినియం బాడీ కొరకు POH కిట్
LN255510	క్లోరిన్ ఫిల్టర్ (LH&RH)
33251592	ఆర్టికులేటెడ్ స్ఫెరులిటిక్ రబ్బర్ బేరింగ్
79251119	ఫైర్ రిటార్డెంట్ కర్టన్ ఫ్యాబ్రిక్
31251692	ఓవర్ హాలింగ్ కిట్ పార్ట్ నెం. 1168831
33251574	ఎలాస్టోమెరిక్ ప్యాడ్
33251104	ప్రైమరీ స్ప్రింగ్ ఔటర్ జనరేటర్ కార్
38251016	నాన్-ట్రాన్సిషన్ సిబిసి కొరకు యోక్
66255199	ప్లాసెర్ ప్రకారం కోన్ బేరింగ్ సేకరణ
33251414	LHB కొరకు ప్రైమరీ స్ప్రింగ్ ఔటర్
38252097	బోగి సెంటర్ పివోట్ టాప్ (ఫ్లాట్ టైప్)
25254582	ట్రాక్షన్ మోటార్ కొరకు కార్బన్ బ్రష్
38251219	కప్లర్ బాడి షంక్ వేర్ ప్లేట్‌తో

గమనిక: టెండర్ తెరచు గడువు తేదీలు: తేది: 28.04.2025న క్ర.సం.01, మరియు క్ర.సం.02, తేది: 30.04.2025న క్ర.సం.03, తేది: 01.05.2025న క్ర.సం.04 నుండి 06, తేది: 05.05.2025న క్ర.సం.07 మరియు 08, తేది: 07.05.2025న క్ర.సం.09, తేది: 08.05.2025న క్ర.సం.10, 13.05.2025న క్ర.సం.11, 14.05.2025న క్ర.సం.12, 15.05.2025న క్ర.సం.13.

సవరణ
టెండర్ నోటీస్ నెం.12/2025 తేది: 28.03.2025, టెండర్ నెం.6025PT003 గడువు తేది: 21.04.2025, పూర్తి వివరణ: గ్లూడ్ జాయింట్స్ టి-2572 కొరకు తయారి కొరకు రేట్ కాంట్రాక్ట్ మరియు ఆర్‌సిగా చదువుకోగలరు.
పైన తెలిపిన టెండర్లతోపాటు రూ. 50 లక్షల కంటే ఎక్కువ విలువ గల ఇతర టెండర్లు కూడా ఉన్నాయి. వివరాల కొరకు పై రైల్వే వెబ్‌సైట్ చూడండి.
ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్/ సికింద్రాబాద్

టెండర్ నోటీస్ నెం. PCME/SCR/Mech /05/2025/ATL-RT తేది: 09.04.2025 PUB/0380

టెండర్ నోటీస్ నెం. SCR-Mech-05-2025-ATL-RT, తేది: 09.04.2025, టెండర్ రకం: వర్క్ టెండర్ (సింగిల్ పాకెట్) పని పేరు: వేగన్ వర్క్‌షాప్/ రాయనపాడు వద్ద ఇండస్ట్రీ 4.0/రిమోట్ డయాగ్నోస్టిక్ ఫీచర్స్‌తో స్పెసిఫికేషన్ నెం.COF-MOW/CNC/ATL Ra 0.8/2017 ప్రకారం CNC యాగ్జిల్ టర్నింగ్ లాథె సరఫరా, స్థాపన మరియు పని చేయించుట (టర్న్‌కీ ప్రాతిపదికన). ప్రకటిత విలువ: రూ.6,23,50,779.29/-, బయానా: రూ.4,61,800/-, టెండర్ డాక్యుమెంట్ ధర: లేదు, టెండర్ ముగింపు తేదీ/సమయం: 30.04.2025న 15.00 గం. టెండర్ తెరచు తేదీ/సమయం: 30.04.2025న 15.30 గం.ఆఫర్ చెల్లుబాటు: 45 రోజులు, పూర్తిచేయు కాలం: లెటర్ స్వీకరణ (LOA) జారీ తేదీనుండి 10 నెలలు. కోరువారు చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ & CME/Plg
ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్/ సికింద్రాబాద్

టెండర్ నోటీస్ నెం. PCME/SCR/Mech /06/2025/WP-RT తేది: 10.04.2025 PUB/0381

టెండర్ నోటీస్ నెం. PCME/SCR/Mech/ 06/2025/WP-RT, తేది: 10.04.2025, టెండర్ నెం. SCR-Mech-06-2025-WP-RT, తేది: 10.04.2025, టెండర్ రకం: వర్క్ టెండర్ (సింగిల్ పాకెట్) పని పేరు: వేగన్ వర్క్‌షాప్/ రాయనపాడు వద్ద ఇండస్ట్రీ 4.0/రిమోట్ డయాగ్నోస్టిక్ ఫీచర్స్‌తో స్పెసిఫికేషన్ నెం.COFMOW/WP/500/2021/Rev0 ప్రకారం కంప్యూటర్ బేస్డ్ మెజరింగ్ మరియు రికార్డింగ్ సిస్టమ్‌తో 500 టన్నుల వీల్ ప్రెస్ సామర్థ్యం గలది సరఫరా, స్థాపన మరియు పని చేయించుట (టర్న్‌కీ ప్రాతిపదికన). ప్రకటిత విలువ: రూ.2,65,39,556.83/-, బయానా: రూ.2,82,700/-, టెండర్ డాక్యుమెంట్ ధర: లేదు, టెండర్ ముగింపు తేదీ/సమయం: 02.05.2025న 15.00 గం. టెండర్ తెరచు తేదీ/సమయం: 02.05.2025న 15.30 గం.ఆఫర్ చెల్లుబాటు: 45 రోజులు, పూర్తిచేయు కాలం: లెటర్ స్వీకరణ (LOA) జారీ తేదీనుండి 10 నెలలు. కోరువారు చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ & CME/Plg
ప్రిన్సిపల్ చీఫ్ మెకానికల్ ఇంజినీర్/ సికింద్రాబాద్

టెండర్ నోటీస్ నెం. 22 నుండి 23_DRM_W_HYB_25 తేది:10/04/2025. PUB/0382

దిగువ తెలిపిన పనుల కొరకు డివిజినల్ రైల్వే మేనేజర్/పనులు, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు భారత రాష్ట్రపతి తరపున 02.05.2025న 15.00 గం. వరకు ఇ-**ప్రొక్యూర్‌మెంట్** ద్వారా ఓపెన్ టెండర్లు కోరుతున్నారు.

టెండర్ నం. 22_DRM_W_HYB_25, **పని పేరు:** HYB డివిజన్: SLGD, సెక్టార్-I & NLGD అధికార పరిధిలో కోర్ట్ యార్డ్, బహిర్గత సర్ఫేస్‌లు, టాయిలెట్లు, కిచెన్, రూఫ్ లీకేజీలు, అప్రోచ్‌లు, డోర్లు, విండోలు, పార్కింగ్ షెడ్లు, డ్రైనేజీలు, కిచెన్‌లో ఫ్లోరింగ్ మరియు కప్‌బోర్డులు వంటి స్టాఫ్ క్వార్టర్స్ మెరుగుదల. **సమారు విలువ:** రూ. 2,65,00,309/-, **బయానా:** రూ. 2,82,500/-

టెండర్ నం.23_DRM_W_HYB_25 **పని పేరు:** HYB డివిజన్: 1) SSE/W/CKL అధికార పరిధిలో బోయిగూడ వద్ద సూపర్‌వైజర్ రెస్ట్ హౌస్ మరియు డార్మిటరికు ప్రతిపాదిత మెరుగుదలలు. 2) SSE/W/GOC అధికార పరిధిలో ల్యాన్సర్ లైన్స్ వద్ద గల ట్రాన్సిట్ అకామడేషన్ (జి+3 ఫ్లోర్స్) జోగులాంబ మరియు సరస్వతి వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేయుట. **సమారు విలువ:** రూ. 1,49,61,248/-, **బయానా:** రూ. 2,24,800/-

A0480 **Sr.DEN/Co-ord/ హైదరాబాద్**

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

కదంతొక్కిన సూచీలు

1,310 పాయింట్లు ఎగిసిన సెన్సెక్స్

ముంబై, ఏప్రిల్ 11: దేశీయ స్టాక్ మార్కెట్లు కదంతొక్కాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను 90 రోజులపాటు వాయిదా వేస్తూ తీసుకున్న నిర్ణయం మదుపరుల్లో ఉత్సాహాన్ని నింపింది. అమెరికా-చైనా దేశాల మధ్య వాణిజ్య యుద్ధం మరింత ముదిరినప్పటికీ పెట్టుబడిదారులు ఈ విషయాలను పట్టించుకోలేదు. కేవలం కొనుగోళ్లకు మొగ్గుచూపడంతో ఇరు సూచీలు రెండు శాతం వరకు లాభపడ్డాయి. ఇంట్రాడేలో 1,600 పాయింట్లకు పైగా లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ వారాంతం ట్రేడింగ్ ముగిసేసరికి 1,310.11 పాయింట్లు లేదా 1.77 శాతం అందుకొని 75,157.26 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 429.40 పాయింట్లు లేదా 1.92 శాతం ఎగబాకి 22,828.55కి చేరుకున్నది.

రూ.7.85 లక్షల కోట్లు పెరిగిన సంపద

స్టాక్ మార్కెట్లు రివ్వున ఎగరడంతో మదుపరుల ఎగిరి గంతేశారు. వీరి సంపద రూ.7.85 లక్షల కోట్లు అధికమైంది. దీంతో బీఎస్‌ఈలో లిస్టైన కంపెనీల మార్కెట్ విలువ రూ.7,85,135.29 కోట్లు ఎగబాకి రూ.4,01,67,468.51 కోట్ల(4.66 ట్రిలియన్ డాలర్లు)కు చేరుకున్నది. సూచీల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ అత్యధికంగా 2.33 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. దీంతోపాటు రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఎన్‌టీపీసీ, అదానీ పోర్ట్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి.

సోమవారం మార్కెట్లకు సెలవు

బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం స్టాక్ మార్కెట్లు మూసివేసివుంచనున్నారు.

లక్షకు చేరువలో పుత్తడి

రూ.96,450 పలికిన తులం ధర

ఒక్కరోజే రూ.6,250 ఎగిసిన వైనం

దేశీయ మార్కెట్‌లో ఆల్‌టైమ్ హైకి చేరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు ఆల్‌టైమ్ హైకి చేరాయి. శుక్రవారం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) తులం రేటు ఢిల్లీలో మునుపెన్నడూ లేనివిధంగా లక్ష రూపాయలకు సమీపిస్తూ రూ.96,450గా నమోదైంది. ఈ ఒక్కరోజే ఏకంగా రూ.6,250 పుంజుకోవడం గమనార్హం. జ్యుయెల్లర్స్, రిటైలర్స్ నుంచి పెద్ద ఎత్తున డిమాండ్ రావడం, దేశ-విదేశీ ఆర్థిక, వాణిజ్య పరిణామాలు, మదుపరుల పెట్టుబడులు వంటివి ధరలు పెరగడానికి కారణమయ్యాయని అఖిల భారత సరఫా అసోసియేషన్ తెలిపింది. ముఖ్యంగా అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం అంతకంతకూ ఉగ్రరూపం దాల్చుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా ఇన్వెస్టర్లంతా స్టాక్, బాండ్ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను సురక్షిత మదుపు సాధనమైన బంగారం వైపునకు మళ్లిస్తున్నారని, ఇది కూడా గ్లోబల్ మార్కెట్‌లో పసిడి ధరల పరుగులకు దారితీస్తున్నదని మార్కెట్ నిపుణులు ప్రస్తుత ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు.

హైదరాబాద్‌లో..

హైదరాబాద్‌లోనూ పుత్తడి ధరలు సరికొత్త రికార్డులను తాకాయి. 24 క్యారెట్ 10 గ్రాములు రూ.95,400 పలికింది. ఈ ఒక్కరోజే రూ.2,020 ఎగబాకింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత లేదా నగల బంగారం) తులం విలువ కూడా రూ.1,850 ఎగిసి రూ.87,450గా ఉన్నది. ఇదిలావుంటే వెండి ధర రూ.95,500కు పెరిగింది. గతంతో పోల్చితే రూ.2,300 పుంజుకున్నది. కొనుగోలుదారులు, పరిశ్రమ వర్గాల నుంచి డిమాండ్ పెరుగుతుండటం వల్లే రేట్లు పెరుగుతున్నాయని బులియన్ ట్రేడర్లు చెప్తున్నారు. ఇక గ్లోబల్ మార్కెట్‌లో ఔన్స్ గోల్డ్ 3,237.39 డాలర్లుగా ఉన్నది.

ఫ్యూచర్ మార్కెట్‌లో..

ఫ్యూచర్ మార్కెట్‌లోనూ బంగారం ధరలు దౌడు తీస్తున్నాయి. గతంలో ఎన్నడూలేనంతగా పెరిగి ఆల్‌టైమ్ హై రికార్డుల్ని నెలకొల్పాయి మరి. జూన్ డెలివరీకిగాను మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో తొలిసారి 10 గ్రాములు రూ.1,703 పెరిగి రూ.93,736 పలికింది. అటు కోమెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లోనైతే ఔన్స్ 3,249.16 డాలర్లు పలికింది. ప్రతీకార సుంకాలను అమెరికా అధ్యక్షుడు 90 రోజులపాటు నిలుపుదల చేసినా.. చైనాకు మాత్రం ఆ మినహాయింపు ఇవ్వకపోవడం, ఇరు దేశాలు పరస్పర అదనపు సుంకాలు వేసుకుంటూపోతుండటంతో స్పాట్ మార్కెట్‌తోపాటు ఫ్యూచర్ మార్కెట్‌లోనూ గోల్డ్ రన్ కొనసాగుతున్నదని ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయపడుతున్నారు.

తారస్థాయికి ప్రతీకారం

అమెరికాపై చైనా 125 శాతం టారిఫ్‌లు



బీజింగ్, ఏప్రిల్ 11: అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం తారస్థాయికి చేరింది. అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్ తాను ప్రకటించిన ప్రతీకార సుంకాల అమలును 90 రోజులపాటు నిలుపుదల చేసినా.. చైనాకు మాత్రం ఆ ఊరటనివ్వలేదన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురువారం కూడా మరో 20 శాతం అదనపు సుంకాలు వేసి మొత్తం డ్రాగన్‌పై 145 శాతానికి చేర్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చైనా కూడా దీటుగా స్పందించింది. తమ దేశంలోకి వచ్చే అమెరికా వస్తూత్పత్తులపై మరో 41 శాతం టారిఫ్‌లు పడుతాయని స్పష్టం చేసింది. దీంతో అమెరికాపై చైనా అదనపు సుంకాల భారం 84 శాతం నుంచి 125 శాతానికి పెరిగిపోయింది. శనివారం నుంచి పెంపు అమల్లోకి రానున్నది. కాగా, పరస్పర సుంకాలపై అమెరికాతో చర్చలకు సిద్ధమని చెప్తూనే.. బెదిరింపులకు పాల్పడితే ఊరుకోబోమని చైనా హెచ్చరిస్తున్నది. ఇందుకు తగ్గట్టుగానే ట్రంప్ దూకుడుకు తగ్గట్టుగా జిన్‌పిన్ సర్కారు ముందుకెళ్తున్నది చూస్తూనే ఉన్నాం. ఇక అమెరికా టారిఫ్‌ల పెంపు అంశాన్ని ప్రపంచ ఆర్థిక చరిత్రలో ఓ పెద్ద జోక్‌గా చైనా కస్టమ్స్ టారిఫ్ కమిషన్ అభివర్ణించింది. అంతేగాక 125 శాతం సుంకాల భారం వల్ల చైనాలో అమెరికా వస్తూత్పత్తులకు ఇక గిరాకీ ఉండబోదని, కాబట్టి మళ్లీ చైనాపై ట్రంప్ సుంకాలను పెంచినా.. దానికి మేమేమీ స్పందించబోమని కమిషన్ చెప్పింది. అయితే అమెరికా టారిఫ్‌లపై చివరిదాకా పోరాడుతామని పునరుద్ఘాటించింది.

ఈయూతో కలిసి ఉమ్మడి పోరు

అమెరికా ప్రతీకార సుంకాలపై ఆయా దేశాల మద్దతు కూడగట్టే పనిలో బిజిబిజీగా ఉన్న చైనా.. యూరోపియన్ యూనియన్ (ఈయూ)పైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నది. ఈయూ కూటమిలో చాలా దేశాలు ఉండటం, ట్రంప్ ఎక్కువగా టారిఫ్‌లు వేసిన దేశాల జాబితాలో అవీ భాగం కావడంతో ఆ వైపు నుంచి డ్రాగన్ పావులు కదుపుతున్నది. ఇందులో భాగంగానే తాజాగా చైనా అధ్యక్షుడు జీ జిన్‌పిన్.. ఈ టారిఫ్ వార్‌పై ఉమ్మడి పోరుకు పిలుపునిచ్చారు. అందులో భాగం కావాలని ఈయూను కోరారు. ఇక ఈ వాణిజ్య యుద్ధంలో ఎవరూ విజేత కాలేరన్న ఆయన ప్రపంచంపై ఈ తరహా విధానాలను అనుసరిస్తే ఒంటరిగా మిగిలిపోతారని ట్రంప్‌ను హెచ్చరించారు. ఇప్పటికే అమెరికా తీరుపై ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీవో)లో చైనా ఫిర్యాదు చేసిన సంగతి విదితమే.

టారిఫ్‌లకు బ్రేక్.. భారత్ ఏం చేయాలి?

- భారత్-అమెరికా మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అమలుకు చర్చలను వేగవంతం చేయాలని భారతీయ ఎగుమతి సంస్థల సమాఖ్య (ఎఫ్‌ఐఈవో) అధ్యక్షుడు ఎస్‌సీ రల్హన్ సూచించారు.
- చైనాపై అధిక టారిఫ్‌ల నేపథ్యంలో అక్కడి ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థలను ఆకర్షించి ఆ పెట్టుబడులు భారత్‌కు వచ్చేలా కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని ఇండియా సెల్యులార్ అండ్ ఎలక్ట్రానిక్స్ అసోసియేషన్ (ఐసీఈఏ) చైర్మన్ పంకజ్ మహీంద్రూ సలహా ఇచ్చారు.
- అల్యూమినియం ఉత్పత్తులపై అమెరికా ఈ ఏడాది మార్చిలోనే 25 శాతం అదనపు సుంకాలను వేసిందని, దీంతో టారిఫ్‌ల వాయిదా వల్ల తమకేమీ ఊరట దక్కలేదని భారతీయ మినరల్ ఇండస్ట్రీస్ సమాఖ్య అదనపు ప్రధాన కార్యదర్శి బీకే భాటియా అంటున్నారు. కాబట్టి అమెరికాతో చర్చల సందర్భంగా ఈ పరిశ్రమపైనా భారం తప్పేలా కృషి చేయాలని మోదీ సర్కారును కోరుతున్నారు.
- టారిఫ్‌లు వాయిదాపడ్డప్పటికీ అమెరికాపై ఎక్కువగా ఆధారపడకపోవడమే భారత్‌కు మంచిదని, కనుక ఇతర దేశాల మార్కెట్లపై దృష్టిసారించి అక్కడి ఎగుమతులు పెరిగేలా చూసుకోవాలని కేంద్రానికి ఈవై ఇండియా ట్యాక్స్ పార్ట్‌నర్ బిపిన్ సప్రా సూచించారు.
- అమెరికాలో చైనా దిగుమతులపై 145 శాతానికి టారిఫ్‌లు చేరడంతో అక్కడ భారతీయ ఉత్పత్తులకు మరింత గిరాకీ పెరగవచ్చని గ్లోబల్ ట్రేడ్ రిసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్‌ఐ) అంచనా వేస్తున్నది. ఈ పరిస్థితిని అందిపుచ్చుకుంటే భారత్‌కు ఎగుమతుల పరంగా లాభిస్తుందంటున్నది.

ఎఫ్‌డీలపై వడ్డీ డౌన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 11: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ల (ఎఫ్‌డీ)పై వడ్డీరేట్లను తగ్గించింది. ఆర్బీఐ ఇటీవలి ద్రవ్యసమీక్షలో రెపోరేటును పావుశాతం కోతపెట్టిన నేపథ్యంలో పీఎన్‌బీ రూ.3 కోట్లకు దిగువన ఉండే ఆయా కాలపరిమితి ఎఫ్‌డీల వడ్డీరేట్లను కట్ చేసింది. 7 రోజుల నుంచి పదేండ్లదాకా జనరల్ సిటిజన్స్‌కు అందుబాటులో ఉండే ఎఫ్‌డీల వడ్డీరేట్లు 3.50 శాతం నుంచి 7.10 శాతానికి పరిమితమయ్యాయి. ప్రస్తుతం 390 రోజుల టెన్యూర్‌పై గరిష్ఠంగా 7.10 శాతం వడ్డీ వస్తున్నది. ఇప్పటికే కొన్ని బ్యాంకులు ఎఫ్‌డీలపై వడ్డీరేట్లను తగ్గించినది తెలిసిందే.

బజాజ్ ఆటో మాజీ చైర్మన్ మాధుర్ బజాజ్ మృతి

ముంబై, ఏప్రిల్ 11: ప్రముఖ పారిశ్రామికవేత్త, బజాజ్ ఆటో మాజీ వైస్ చైర్మన్ మాధుర్ బజాజ్ మృతిచెందారు. 73 ఏండ్ల వయస్సు కలిగిన బజాజ్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అస్వస్థతతో ఇటీవల దక్షిణ ముంబైలో ఉన్న బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో చేరిన ఆయన శుక్రవారం ఉదయం 5 గంటలకు తుది శ్వాస విడిచినట్టు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో గతేడాది జనవరిలో వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేశారు.

ఇంటింటికీ టెట్రా మద్యం!

- ఆదాయం పెంచుకొనేందుకు కాంగ్రెస్ సర్కారు కొత్త ఎత్తుగడ
- కర్ణాటక తరహాలో టెట్రా ప్యాకెట్‌లో మద్యం విక్రయించాలని నిర్ణయం
- 60, 90, 180 ఎంఎల్ ప్యాకెట్లలో అమ్మకాలు
- ప్రభుత్వానికి చేరిన ఫైల్, అనుమతి లాంఛనమే

హైదరాబాద్, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ): ఆరు గ్యారెంటీలను అటకెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలు ఊహించని ఓ కొత్త పథకాన్ని అమల్లోకి తెచ్చేందుకు సిద్ధమవుతున్నది. ఈ ఏడాది బడ్జెట్ లక్ష్యాల మేరకు రూ.27 వేల కోట్ల ఎక్సైజ్ ఆదాయాన్ని సముపార్జించడానికి మద్యాన్ని టెట్రా ప్యాకెట్లలో విక్రయించాలని ప్రభుత్వం భావిస్తున్నది. పేద ప్రజలు, వ్యవసాయ కూలీలు, సాధారణ రైతులు సులువుగా జేబులో పెట్టుకొని పోయే విధంగా మద్యం టెట్రా ప్యాకెట్లను అనుమతించాలని నిర్ణయించింది. టెట్రా ప్యాకెట్ అచ్చంగా ఫ్రూటీ ప్యాకెట్ మాదిరిగా ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న క్వార్టర్ బాటిల్ విధానంతో అంచనా వేసిన స్థాయిలో మద్యం అమ్ముడుపోవడం లేదని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం కర్ణాటకలో అమలవుతున్న టెట్రా ప్యాకెట్ల విధానం వైపు మొగ్గుచూపుతున్నదని ఎక్సైజ్ వర్గాలు చెప్తున్నాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఎక్సైజ్ శాఖ కమిషనర్ కార్యాలయం ఫైల్‌ను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపినట్టు తెలిసింది. దీనికి ముఖ్యమంత్రి ఆమోదముద్ర వేయడం లాంఛనమేనని ఎక్సైజ్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

పేదలు, దిగువ మధ్య తరగతి లక్ష్యంగా..

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఉన్న కర్ణాటకలో టెట్రా ప్యాకెట్లలో మద్యం వ్యాపారం లాభసాటిగా సాగుతున్నది. అక్కడి ప్రభుత్వం నిరుపేద, దిగువ మధ్యతరగతి, వ్యవసాయ కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని టెట్రా ప్యాకెట్ల విధానం తీసుకొచ్చింది. కర్ణాటకలో 90 ఎంఎల్, 180 ఎంఎల్ ప్యాకెట్లు విక్రయిస్తుండగా, తెలంగాణలో వీటితోపాటు 60 ఎంఎల్ ప్యాకెట్లు కూడా తేవాలని ఆలోచిస్తున్నట్టు తెలిసింది.

రూ.140కే కడుపు నిండా మద్యం!

సీసా మద్యంతో పోల్చినప్పుడు టెట్రా ప్యాకెట్ మద్యం మందుబాబులకు రూ.10 నుంచి రూ.15 తక్కువ ధరకే లభిస్తుందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. తెలంగాణలో ప్రస్తుతం క్వార్టర్ చీప్ లిక్కర్ ధర రూ.120 ఉన్నది. ఇదే మద్యం టెట్రా ప్యాక్‌లోకి మారితే రూ.105కే లభిస్తుందని ఎక్సైజ్ శాఖ అధికారులు చెప్తున్నారు. ఈ లెక్కన మందుబాబులకు ఒక క్వార్టర్ మద్యం మీద రూ.15 మేర మిగులుతుందని, ఈ రూ.15కు ఇంకో రూ.20 కలుపుకుంటే, ఆ రూ.40తో 60 ఎంఎల్ టెట్రా ప్యాకెట్ కూడా వస్తుందని ఎక్సైజ్ అధికారులు వివరిస్తున్నారు. రూ.5 నీళ్ల ప్యాకెట్, రూ.10 శనగల ఖర్చులు కలుపున్నా... రూ.140కే కడుపు నిండా మద్యం వస్తుందని వారు లెక్కలు కట్టి మరీ చెప్తున్నారు. మద్యం ధర తగ్గడం వలన ప్రభుత్వ సుంకాల రాబడిలో తేడా రాదని, సీసా తీసేస్తున్నాం కాబట్టి ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయని, ఇది వినియోగదారునికి లాభమని ఎక్సైజ్ అధికారులు వివరిస్తున్నారు.

వెనక్కి తగ్గిన పలు రాష్ట్రాలు

టెట్రా ప్యాకెట్లలో మద్యం విక్రయించాలని గత ఏడాది తమిళనాడు, బీహార్ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు ప్రయత్నించాయి. అయితే, ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నాయి. రేవంత్‌రెడ్డి సర్కారు మాత్రం సాధ్యమైనంత త్వరలో టెట్రా ప్యాకెట్లను అందుబాటులోకి తేవాలని భావిస్తున్నట్టు సమాచారం. ఎలాంటి ప్రచార ఆర్భాటం లేకుండా టెట్రా మద్యం విధానానికి ఎక్సైజ్ శాఖ కమిషనర్ స్థాయిలోనే అనుమతించాలని ఆదేశించినప్పటికీ, ఇది సున్నితమైన అంశం కాబట్టి కమిషనర్ ప్రభుత్వ అనుమతి కోసం ఫైల్‌ను సిద్ధం చేసి పంపినట్టు విశ్వసనీయంగా తెలిసింది.

అధికారులు కూల్చివేసిన గడ్డిగానిపల్లిలోని ఇండ్లు

దళితులమనే మా ఇండ్లను కూల్చేశారు!

- కూల్చిన ఇండ్లకు పరిహారం చెల్లించకపోతే ఓసీ- 2 పనులను అడ్డుకుంటాం
- భూపాలపల్లి జిల్లా గడ్డిగానిపల్లి దళిత కుటుంబాల హెచ్చరిక

కృష్ణకాలనీ, ఏప్రిల్ 11 : దళితులమనే కారణంతో పట్టా భూముల్లో ఇండ్లు నిర్మించుకుంటే మున్సిపల్, సింగరేణి, రెవెన్యూ అధికారులు అర్ధరాత్రి వచ్చి జేసీబీలతో కూల్చేశారని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గడ్డిగానిపల్లి గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేశారు. శుక్రవారం గ్రామస్థులు సెగ్గం సిద్ధు, చల్లూరి సమ్మయ్య తదితరులు మీడియాతో తమ గోడును వెళ్లబోసుకున్నారు. 2008లో సింగరేణి సంస్థ కేటీకే ఓసీ-2 కింద గడ్డిగానిపల్లిలోని భూములను తీసుకొని, గ్రామాన్ని ఇక్కడి నుంచి వేరే చోటుకు తరలిస్తామని ఒప్పందం చేసుకున్నదని తెలిపారు. ఇక్కడ ఇప్పటివరకు నిర్మించిన ఇండ్లకు మాత్రమే నష్టపరిహారం చెల్లిస్తామని, ఇకమీదట ఇండ్లు కట్టవద్దని, కట్టిన ఇండ్లకు నష్టపరిహారం ఇవ్వమని నాటి నుంచి ఇబ్బందిపెడుతున్నారని, తమ భూములన్నీ సింగరేణి లాక్కున్నదని ఆరోపించారు. కానీ, 2008 నుంచి ఇప్పటివరకు ఎంతో మందికి వివాహాలై వేరే కాపురం పెట్టుకున్నారని, ఈ క్రమంలో వేరుపడ్డ తమ పిల్లల కుటుంబాలు నివసించడానికి ఇండ్లు ఉండాలని, సింగరేణి స్వాధీనపరుచుకున్న భూముల్లో కాకుండా పక్కకు ఉన్న తమ పట్టా భూముల్లో ఇండ్లు నిర్మించుకున్నట్టు తెలిపారు. ఇది చూసి ఓర్వలేని అధికారులు బుధవారం అర్ధరాత్రి 12 గంటల తర్వాత భారీ పోలీసు బలగాలతో వచ్చి ఈ ఇండ్లకు అనుమతి లేదని కూల్చివేశారన్నారు. తమకు పరిహారం చెల్లించే వరకు ఓసీ- 2లో పనులు జరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఎస్‌ఆర్‌బీఎస్‌ను మూసివేసే ప్రసక్తే లేదు

- రుణాలు సర్దుబాటవ్వక వేతనాలు ఆలస్యం
- పీఎఫ్, సీసీఎస్ బకాయిలు చెల్లిస్తున్నాం.. వివరణ ఇచ్చిన ఆర్టీసీ యాజమాన్యం

హైదరాబాద్, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ): స్టాఫ్ రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్ (ఎస్ఆర్‌బీసీ) మూసివేయడానికి ఎలాంటి ప్రతిపాదనలు చేయలేదని, ఉద్యోగులను రెచ్చగొట్టేందుకే కొందరు కార్మిక సంఘాల నేతలు ఈ అంశాన్ని తెరపైకి తెస్తున్నారని, అలాంటి వాళ్ల మాటలు నమ్మొద్దని ఆర్టీసీ యాజమాన్యం కోరింది. ఈ మేరకు ఆర్టీసీ ప్రజా సంబంధాల అధికారి శుక్రవారం సుదీర్ఘ వివరణ ఇచ్చారు. యూనియన్ల పేరుతో కొందరు చేస్తున్న అసత్య ప్రచారం చేస్తున్నారని, ఎస్‌ఆర్‌బీఎస్‌ను సంస్థ రద్దు చేస్తున్నదంటూ ఉద్యోగులను తప్పుదారి పట్టించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని యాజమాన్యం మండిపడింది. 2017 పీఆర్సీని 21 శాతం ఫిట్‌మెంట్‌తో 2024 మే నెలలో అందించామని, పెండింగ్‌లో ఉన్న 11 డీఏలను 2019 నుంచి దశలవారీగా ఉద్యోగులకు విడుదల చేశామని, ఆర్పీఎస్-2013 బాండ్లకు సంబంధించి రూ.280 కోట్లను ఖాతాల్లో సంస్థ జమచేసిందని, అకాల మరణం చెందిన, శాశ్వతంగా దివ్యాంగులైన సిబ్బందికి రూ.1.20 కోట్ల ప్రమాద బీమా అందిస్తున్నదని తెలిపింది.

పీఎఫ్, సీసీఎస్ బకాయిలు చెల్లిస్తున్నాం..

మూడున్నరేండ్లలో పీఎఫ్‌కు రూ.2,348.35 కోట్లను, సీసీఎస్‌కు రూ.1300.73 కోట్లను యాజమాన్యం చెల్లించిందని, 2021-22 నాటికి పీఎఫ్ బకాయిలు రూ.1,352.82 కోట్లు ఉండగా.. వాటితోపాటు రికవరీ మొత్తాలను ప్రతి నెల క్రమతప్పకుండా చెల్లిస్తూ.. ప్రస్తుతం రూ.580.37 కోట్లకు తగ్గించిందని గుర్తుచేసింది. అలాగే, సీసీఎస్ బకాయిలు 2021-22 నాటికి రూ.887.48 కోట్లు ఉండగా.. రూ.451.09 కోట్లకు సంస్థ తగ్గించిందని తెలిపింది. మూడేండ్లలో మూడు వేలకు పైగా కొత్త బస్సులను సంస్థ సమకూర్చుకున్నదని, ప్రస్తుతం 50 శాతానికి పైగా కొత్త బస్సులు నడుస్తున్నాయని యాజమాన్యం తెలిపింది.

ఎలక్ట్రిక్ బస్సులతో ఉద్యోగాలు పోవు

ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగానే డిపోల ప్రైవేటీకరణ అంటూ లేనిపోని అపోహలను ఉద్యోగుల్లో సృష్టిస్తున్నారని సంస్థ మండిపడింది. ఎలక్ట్రిక్ బస్సులతో ఒక్క ఉద్యోగిని కూడా తొలగించే పరిస్థితి ఉండదని స్పష్టం చేసింది. మార్చి నెల వేతనాల్లో కొంత జాప్యం జరిగిందని సంస్థ ఒప్పుకున్నది. రాష్ట్రంలో 15 డిస్పెన్సరీలను విస్తరించిందని తెలిపింది.

గురుకుల రిజల్ట్ గందరగోళం!

- ఒక్కో జాబితాలో ఒక్కో చోట సీటు

హైదరాబాద్, ఏప్రిల్11 (నమస్తే తెలంగాణ): ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశాల పరీక్ష ఫలితాలు అస్తవ్యస్తంగా మారాయి. ఒక జాబితాలో పేరు ఉండగా, మరో జాబితాలో పేరు లేకపోవడం, ఒక జాబితాలో ఒక చోట సీటు కేటాయించగా, మరో జాబితాలో మరో చోట సీటు కేటాయించడంతో అంతా గందరగోళంగా మారింది. దీనిపై అధికారులెవరూ స్పష్టత ఇవ్వకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. 51,968 సీట్ల భర్తీ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష నిర్వహించారు. తొలుత మార్చి 29న ప్రత్యేక వర్గాలకు చెందిన జాబితాను ప్రకటించారు. 1,944 మంది సీట్లు పొందినట్టు వెల్లడించారు. ఆ తరువాత ఏప్రిల్4న 38,278 మంది విద్యార్థుల జాబితా విడుదల చేశారు. మిగిలిన సీట్ల జాబితా కూడా వెల్లడించారు.

సీటు వచ్చినట్టా.. లేనట్టా..?

విద్యార్థిని కస్తూరి అభినయకు నిర్మల్ జిల్లా, ముధోల్ ట్రైబల్ వెల్ఫేర్‌లో, బంక అశ్వంత్, బంక హర్షిత్‌కు ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ ట్రైబల్ వెల్ఫేర్‌లో సీటు పొందినట్టు మొదటి జాబితాలో చూపించారు. ఆ తదుపరి విడుదల చేసిన మెరిట్ జాబితాలో సదరు విద్యార్థుల పేరే లేకపోవడం గమనార్హం. నిర్మల్ జిల్లాకు చెందిన ఓ విద్యార్థికి ఆదిలాబాద్ జిల్లాలోని ఓ బీసీ వెల్ఫేర్ పాఠశాలలో తొలుత సీటు వచ్చినట్టు వెల్లడించారు. ఆ తదుపరి విడుదల చేసిన జాబితాలో మాత్రం నిర్మల్ జిల్లాలోని ఎస్సీ పాఠశాలలో సీటు పొందినట్టు చూపించారు. మరో విద్యార్థినికి నిర్మల్ జిల్లాలోని జాం ఎస్సీ గురుకులంలో సీటు వచ్చినట్టు తొలుత చూపించారు. ఆ తరువాత కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో సీటు వచ్చినట్టు పేర్కొంటూ జాబితా విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్ ఎంటర్ చేయగానే విద్యార్థి ర్యాంకు, సీట్ అలాటైతే సంబంధిత వివరాలు వచ్చేవి. కానీ ప్రస్తుతం అలాంటిదేమీ లేకుండా మెరిట్ జాబితా, ఫస్ట్ రౌండ్ సీట్ అలాట్‌మెంట్ జాబితా అంటూ పీడీఎఫ్ ఫైల్స్ మాత్రమే ఎస్సీ గురుకుల సొసైటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఒక జాబితా 767 పేజీలు ఉండగా, మరో జాబితా 1,835పేజీలు ఉంది. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లల సీటు వివరాలు తెలుసుకునేందుకు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందిస్తలేరని మండిపడుతున్నారు.

సీపీఎస్ డబ్బుల కోసం రూ.7 వేలు లంచం

- ఏసీబీకి చిక్కిన అధికారి

జగిత్యాల, ఏప్రిల్ 11: సీపీఎస్‌కు సంబంధించిన డబ్బులు జమ చేసేందుకు లంచం తీసుకుంటూ జగిత్యాల ట్రెజరీ కార్యాలయ సీనియర్ అకౌంటెంట్ శుక్రవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న పవన్‌కుమార్ సీపీఎస్‌కు సంబంధించిన డబ్బులు తన ఖాతాలో జమ చేయాలని జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్ అరిగే రఘుకుమార్‌ను ఫిబ్రవరి 25న కలిసి కోరాడు. ఆయన రూ.7 వేలు లంచం డిమాండ్ చేయగా కానిస్టేబుల్ అంగీకరించాడు. దీంతో సీపీఎస్ డబ్బులు రూ.1.04 లక్షలు పవన్‌కుమార్ ఖాతాలో జమయ్యాయి. తర్వాత ఒప్పందం ప్రకారం లంచం డబ్బులు ఇవ్వాలని రఘుకుమార్ కానిస్టేబుల్‌కు ఫోన్ చేశాడు. అయితే, ఉద్యోగంలో ఒత్తిడితో లంచం ఇవ్వలేకపోయాడు. శుక్రవారం పవన్‌కుమార్ నుంచి రఘుకుమార్ రూ.7 వేలు లంచం తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు రఘును అదుపులోకి తీసుకున్నారు.

టెట్ నోటిఫికేషన్ విడుదల

- ఈ నెల15 నుంచి 30 వరకు దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్, ఏప్రిల్ 11 (నమస్తే తెలంగాణ) : టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) షెడ్యూల్ విడుదలైంది. ఈ నెల 15 నుంచి 30 వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించనున్నారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఈవీ నర్సింహారెడ్డి టెట్ నోటిఫికేషన్‌ను శుక్రవారం విడుదల చేశారు. నోటిఫికేషన్, ఇన్ఫర్మేషన్ బులిటిన్‌ను ఈ నెల 15న విడుదల చేస్తారు. హాల్‌టికెట్లను జూన్ 9న విడుదల చేయనుండగా, జూన్ 15 నుంచి 30 వరకు పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. జూలై 22న ఫలితాలు ప్రకటిస్తారు. వివరాల కోసం అభ్యర్థులు https ://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలి. డీఎస్సీపై ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని డీఎడ్, బీఎడ్ అభ్యర్థుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రావుల రామ్మోహన్‌రెడ్డి డిమాండ్ చేశారు. 10 వేల పోస్టులతో డీఎస్సీని జారీచేయాలని కోరారు.